# వార్సా నివాస్ కరపత్రం

ఆస్తిపన్ను, విద్యుత్ ఛార్జీలు, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ మరియు స్థానిక ఇతర సమస్యలపై అన్నీ జోన్లలోనూ కార్యక్రమాలు నిర్వహించాలని, మార్చి 19 వ తేదీన GVMC గాంధీ విగ్రహం వద్ద ధర్నాకు పిలుపునిస్తూ వార్సా నివాస్ కరపత్రం ఆవిష్కరించి, 10000 కరపత్రాలను పంపిణీ చేసింది.

## అపార్ట్‌మెంట్లు, కాలనీ వాసులకు విజ్ఞప్తి !
## ఫిబ్రవరిలో పెరిగే రిజిస్ట్రేన్ ఛార్జీలతో బాటు పెరగనున్న ఆస్తిపన్ను రద్దు చేయాలి !
## విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు రద్దు చెయ్యాలి ! ప్రజలను ఇక్కట్ల పాలు చేసే స్మార్ట్ మీటర్లు పెట్టొద్దు!

ప్రియమిత్రులారా !

ఆస్తి మూలవిలువపై లెక్కించే ఆస్తిపన్ను రద్దుచేసి ఇంటిఅద్దె విలువపై లెక్కించే ఇంటిపన్ను పునరుద్ధరించాలని, చెత్త సేకరణ ఛార్జీలు (చెత్తపన్ను) రద్దు చేయాలని, విద్యుత్ ట్రూ అప్ ఛార్జీలు మరియు ఫ్యూయల్ సర్దుబాటు ఛార్జీలు రద్దు చెయ్యాలని, నగరంలోని పార్కులను, స్పోర్ట్స్ స్టేడియంలను ప్రభుత్వ అధ్వర్యంలోనే నడపాలని, స్టీల్ ప్లాంటును ప్రభుత్వరంగంలోనే వుంచి అభివఅద్ధి చేయాలని తదితర అంశాలపైన వార్వా - నివాస్ గత 3,4 ఏళ్లుగా పోరాడుతున్న విషయం తమకు తెలుసు.

<u>ఆస్తిపన్ను :</u> గత ప్రభుత్వ హయాంలో 2021లో సాలుసరి ఇంటిఅద్దె విలువపై లెక్కించే ఇంటిపన్ను, ఆస్తివిలువపై లెక్కించే ఆస్తిపన్నుగా మార్చబడింది. ఇది చాలా అన్యాయం మరియు అశాస్త్రీయం. ఏటేటా చెల్లించే ఇంటి పన్నుకు ఆ ఇంటిపై లభించే ఇంటి అద్దె మాత్రమే ఆధారంగా ఉండాలి. ఇంట్లో ఉంటే చెల్లించవలసిన అద్దె మిగులుతుంది, అద్దెకు ఇస్తే నెలనెలా ఇంటిఅద్దె రెవెన్యూ ఆదాయంగా లభిస్తుంది. కాబట్టి, అద్దెవిలువ ఆధారంగా ఇంటిపన్ను నిర్ణయించడమే సముచితం. ఇంటివిలువకు ఏటేటా చెల్లించే ఇంటిపన్నుకు ఏవిధంగాను సంబంధం లేదు. ఎందుకంటే, ఇల్లు అమ్ముకునేటప్పుడు మాత్రమే ఇంటి విలువ యజమాని చేతికొస్తుంది. కానీ ఇల్లు చేజారిపోతుంది. కాబట్టి, ఇంటి మూలవిలువ ఆధారంగా ఇంటిపన్ను నిర్ణయించడం సహేతుకం కాదు. ఈ కారణాల వల్ల ఇంటిపన్ను ఆస్తిపన్నుగా మార్చడాన్ని వ్యతిరేకిస్తూ పోరాడుతున్నాము. ప్రజానీకం కూడా వ్యతిరేకిస్తున్నారు. ఆస్తిపన్ను రద్దు చేయాలని కోరుతూ హైకోర్టులో కేసు కూడా వేశాము. కానీ, ప్రజావ్యతిరేకతను నిర్లక్ష్యం చేసి, గత ప్రభుత్వం ఆస్తిపన్నుఅమలు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం భూములు, ఆస్తుల విలువ పెంచినప్పుడల్లా ఆస్తిపన్ను కూడా పెరుగుతుంది. ఈ ఫిబ్రవరి నుండి మళ్ళీ ఆస్తుల విలువలు, నిర్మాణ విలువలు 15% నుండి 20% వరకు పెంచారు. దీనివల్ల కూడా ఆస్తిపన్ను పెరుగుతుంది.అయిదేళ్ళకి ఒకసారి పెరగవలసిన ఇంటిపన్ను ప్రతిఏడూ కనీసం 15%కి తగ్గకుండా పెరిగే ఆస్తిపన్నుగా మారింది. ప్రజలకు భారంగా పరిణమించిన ఆస్తిపన్ను రద్దు చేసి ఇంటిపన్ను పునరుద్ధరించాలి. తాము అధికారంలోకి వస్తే ఆస్తిపన్ను జీవోను సమీక్షిస్తామని ఎన్నికల సమయంలో శ్రీ చంద్రబాబు నాయుడు గారు ఇచ్చిన హామీ ప్రకారం ఆస్తిపన్ను రద్దు చెయ్యాలని, ప్రజలకు సానుకూలంగా ఉండే ఇంటి పన్నును పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము.

<u>చెత్తపన్ను :</u> 2021 లో ప్రతి ఇంటికీ నెలకు రు.120/- లు చెత్త సేకరణ ఛార్జీలువిధించి, ప్రతి ఏడాది 15% పెంచే ప్రతిపాదన రాష్ట్రప్రభుత్వం చేసింది. ఆస్తిపన్నులో చెత్తపన్ను కలిసి వున్నదని, అదనంగా చెత్త సేకరణ ఛార్జీలు వసూలు చేయడం అన్యాయమని, ఈ ఛార్జీలను రద్దు చేయాలని కోరుతూ వార్వా నివాస్ పెద్ద ఉద్యమం నిర్వహించాము. ప్రజలు కూడా తీవ్రంగా వ్యతిరేకించి, చెత్తపన్ను చెల్లించనిరాకరించారు. చెత్తపన్ను వసూలుచేయడం మున్సిపల్ సిబ్బందికి అసాధ్యమయింది. దానితో ఈ సమస్యకు ఎన్నికలలో ప్రాధాన్యత పెరిగింది. అందుకే, ఎన్నికలలో హామీ ఇచ్చి, ఇప్పుడు కూటమి ప్రభుత్వం చెత్తపన్నును రద్దు చేసింది. ఇది పోరాటాల ద్వారా ప్రజలు సాధించిన విజయం. ఇచ్చిన హామీని అమలు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము. అదే సమయంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి సహకరించాలని అపార్ట్మెంట్లు, కాలనీ వాసులను కోరుతున్నాము. వాణిజ్య సంస్థలకు కూడా చెత్తపన్ను రద్దు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

### <u>విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు-స్మార్ట్ మీటర్లు - విద్యుత్ రంగ ప్రైవేటీకరణ:</u>

రాష్ట్ర ప్రజలపై 14000 కోట్ల రూపాయలకు పైగా ట్రూ అప్ ఛార్జీలు, ఫ్యూయల్ సర్దుబాటు ఛార్జీలు భారం వేస్తున్నారు. 2022-23 సంవత్సరానికి 6073 కోట్ల రూపాయల ట్రూ అప్ ఛార్జీలు వసూలు చెయ్యమని APERC ఉత్తర్వులు జారీ చేసింది. 2023-24 సంవత్సరానికి ఫ్యూయల్ అండ్ పవర్ పర్చేజ్ కాస్ట్ అడ్జస్ట్మెంట్ (FPPCA) కోసం 8126 కోట్ల రూపాయలు వసూలు చేసుకోవడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ విద్యుత్ పంపిణీ సంస్థలు డిస్కమ్‌లు APERCకి మరల ప్రతిపాదనలు పంపించారు. ప్రస్తుతం ప్రతి నెల మన బిల్లులో మూడు FPPCAలు వసూలు జరుగుతూ ఉంది. ఇప్పుడు మరో రెండు ఛార్జీలు బిల్లులో కలుస్తున్నాయి. కరెంటు వాడిన దానితో సంబంధం లేకుండా బిల్లు పెరుగుతున్నది. ఇలా విద్యుత్ ఛార్జీలు ప్రజల నడ్డి విరుస్తున్నాయి. డిస్కంల ప్రతిపాదనలపై జనవరి 10వ తేదీన APERC నిర్వహించిన పబ్లిక్ హియరింగ్లో వార్వా ప్రధాన కార్యదర్శి BBగణేష్ ఆన్లైన్‌లో పాల్గొన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదని రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఈ FPPCA ఛార్జీలు మళ్ళీ పెంచడానికి అనుమతి నిరాకరించాలని APERCకి విజ్ఞప్తి చేశారు.

వినియోగాన్ని బట్టి, దినంలో 24 గంటలను మూడు భాగాలుగా వర్గీకరించి, పీక్ (వినియోగం ఎక్కువగా ఉండే) సమయాల్లో అధిక ఛార్జీలు, ఇతర సమయాల్లో ఇతర రేట్లు Time of Dayగా ప్రతిపాదించారు. దీని వల్ల, ప్రజలు తమ అవసరాన్ని బట్టి కాకుండా, రేటు తక్కువగా వుండే సమయాల్లో విద్యుత్ వినియోగించాలి. ఇది అసాధ్యం. ప్రజలను మాయ చేసి, వారివద్ద నుండి డిస్కంలు అధిక ఛార్జీలు పిండడానికే ఈ విధానం.

విద్యుత్ లో ప్రీపెయిడ్ ఛార్జీలా ? ఘోరం ! విద్యుత్ అనేది మొబైలు ఫోన్ లాంటి సదుపాయం కాదు 2 లేక 3 రోజులు లేకపోయినా సర్దుకు పోవడానికి. సర్వకాల సర్వావస్థల యందు తప్పనిసరిగా వుండవలసిన సదుపాయం. ఎప్పుడయినా టాప్అప్ చేసుకోలేకపోతే ఏమయినా జరగవచ్చు. కొన్ని సందర్భాలలో ప్రమాదాలు కూడా జరగవచ్చు. పోస్ట్ పెయిడ్ విధానంలో బిల్లు చెల్లించటానికి 15 రోజులు గడువు ఉంటుంది. చెల్లించకపోతే పినాలిటీతో చెల్లించటానికి, అప్పటికీ చెల్లించకపోతే, కనెక్షన్ కట్ చేయటానికి నిర్దిష్టమైన గడువు ఉంటుంది. ప్రీ పెయిడ్ విధానంలో ఇలాంటి వెసులుబాటు ఉండదు. ఎప్పుడు డబ్బులు అయిపోతే అప్పుడు కనెక్షన్ కట్ అవుతుంది. అందువలన ప్రీపెయిడ్ విధానాన్ని వార్వా-నివాస్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నవి.

PTO

CS Scanned with CamScanner

కేంద్రప్రభుత్వ ఆదేశాల ప్రకారం రాష్ట్రంలో స్మార్ట్ మీటర్లు పెట్టడం కోసం అవసరమైన నిబంధనలను మార్చడానికి APERC నోటిఫికేషన్ జారీ చేసింది. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ గైడ్ లైన్స్ ప్రకారం స్మార్ట్ మీటర్లకు సంబంధించిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవడం, స్మార్ట్ మీటర్లను సరఫరా చేయడం, అవసరమైన నిధిని సమకూర్చుకోవడం (అంటే, ఎప్పటికప్పుడు విద్యుత్ ఛార్జీలు పెంచి, మనవద్ద నుండి ముక్కుపిండి వసూలు చేసుకోవడం), వాటికి సంబంధించిన డాటా నిర్వహించడం అన్నీ ఒకే కంపెనీ చేస్తుంది. ప్రస్తుతం మనరాష్ట్రానికి ఆదాని ఎనర్జీ సోల్యూషన్సు నుండి మీటర్లువచ్చియున్నాయి. కనుక స్మార్ట్ మీటర్ల వ్యవస్థను నిర్వహించడం కూడా ఆదాని ఎనర్జీ సోల్యూషన్సు కంపెనీయే చేస్తుందని స్పష్టం అవుతున్నది. తద్వారా డిస్కంలపై అదుపు ఆజ్ఞలు కూడా అదాని కంపెనీ చేతుల్లోకి వెళతాయి. స్మార్ట్ మీటర్ల ద్వారా విద్యుత్ నాణ్యత తెలుసుకోవచ్చని, విద్యుత్ చౌర్యం అరికట్టవచ్చని చెబుతున్నారు. దొంగలను పట్టుకోవడం మానేసి, వినియోగదారులందరినీ దొంగలను చేయడం అన్యాయం. డిస్కంలను ప్రైవేటీకరించడానికే స్మార్ట్ మీటర్లు పెడుతున్నట్లుగా స్పష్టంఅవుతున్నది. కాబట్టి, APERC నోటిఫికేషన్ను వ్యతిరేకిస్తూ వార్వా నివాస్ అభ్యంతరాలు తెలిపాయి.

అదానికి చెందిన అదాని గ్రీన్, ఏజ్యూర్ కంపెనీలు వుత్పత్తి చేసే సౌర విద్యుత్ ను సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (SECI) ద్వారా డిస్కంలు కొనుగోలు చేసేందుకు 1750 కోట్ల రూపాయలు లంచం ఇచ్చారని అమెరికా కోర్టులో కేసు నమోదయింది. ఇంత అవినీతిపరమైన ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలి. అలాగే అదానికి చెందిన అదాని ఎనర్జీ సొల్యూషన్ తో కూడా ఒప్పందాన్ని రద్దు చేయాలి. ఇలాంటి అవినీతి వ్యవహారాలు, అవకతవకలు, లీకేజీలపై విచారణ జరిపించి విద్యుత్ సంస్థలకు జరిగే నష్టాన్ని నివారణ చేయాలని, తద్వారా వినియోగదారుల పైన భారం తగ్గించాలని కమిషనర్ గారికి విజ్ఞప్తి చేశాము.

**<u>విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మకం :</u>**

విశాఖ స్టీల్ ప్లాంట్‌ను అమ్మేయాలని కేంద్ర ప్రభుత్వం గత 4 ఏళ్లుగా యత్నిస్తున్నది. ఈ దాడులకు వ్యతిరేకంగా ఉక్కు కార్మికులు నగర ప్రజల మద్దతుతో గత నాలుగేళ్లుగా నిర్వహిస్తున్న ఉధృత పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం రు. 11440 కోట్లు రివైవల్ ప్యాకేజ్ ప్రకటించింది. ఉక్కు దీక్షతో పోరాడి అయిష్టతతో వున్న కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించి ప్యాకేజ్ ని సాధించిన ఉక్కు కార్మికులకు జేజేలు. అయితే ఇది తాత్కాలిక ఉపశమనమే కానీ శాశ్వత పరిష్కారం కాదు. శాశ్వత పరిష్కారం రావాలంటే మొదటిది RINLను SAILలో విలీనం చేసి, ముడిఖనిజం సరఫరా కోసం స్వంతగనులు కేటాయించాలి. లేకుంటే, ఎంత ప్యాకేజీ ఇచ్చినా అది ముడిఖనిజం కొనుగోలులోనే ఆవిరయి పోతుంది. రెండవది అమ్మేసే చర్యలు విరమిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలి. ఈ దిశలో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరుతున్నాము.

- **నగరం లోని పార్క్‌లను, స్పోర్ట్స్ స్టేడియం లను ప్రభుత్వమే నడపాలి, విశాఖ పోర్ట్ స్టేడియంను విశ్వనాథ్ నుండి వెనక్కు తీసుకోవాలి.**
- **ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా కమ్యూనిటి హాల్ లు, లైబ్రరీలు నిర్మించి, వాటిని GVMC నిర్వహించాలి.**
- **సింగిల్ ఎంట్రీ మరియు ఇతర పద్ధతులలో పెంచిన టోల్ ఛార్జీలు రద్దు చేయాలి, ఆర్ & బి రోడ్‌ల పైన కూడా టోల్ ఛార్జీలు వసూలు చేయాలనే ప్రతిపాదనలు విరమించుకోవాలి, షీలానగర్ టోల్ గేట్ ఛార్జీలు రద్దు చేయాలి.**
- **మద్దిలపాలెం, హనుమంతవాక, షీలానగర్, పాత గాజువాక జంక్షన్ లలో ఫ్లై ఓవర్లను నిర్మించాలి,**
- **అపార్ట్మెంట్లు, కాలనీ వాసుల పైన భారాలు పెంచేనీటి మీటర్లు బిగించవద్దు.**
- **నగర ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించే సహజసిద్ధమయన మన బీచ్ లలో ప్రవేశరుసుము ప్రవేశ పెట్టరాదు.**

*పై సమస్యలపై నగర వ్యాప్తంగా వివిధ జోన్లలో జరిగే నిరసన ప్రదర్శనలలోను, మార్చి 19వ తేదీన GVMC గాంధీ విగ్రహం వద్ద వార్వా-నివాస్ నిర్వహించే ధర్నా లోనూ అపార్ట్మెంట్ వాసులు, కాలనీవాసులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.*


**Contact Mobile No : స్టీల్ ఏరియా : B Gurappa 94908 14174, గాజువాక : B.Trinadha Swamy 94404 29430, గోపాలపట్నం : A.Govinda Rao 99493 86883, పెందుర్తి : P.Jayababu 92900 88944, కంచరపాలెం : G.Naidu Babu 9290128025, అక్కయ్యపాలెం : Murali Raju 9440617224, జగదాంబ : Santosh Kumar 84669 07967, మద్దిలపాలెం : G.V.Ramana 9440127510, ఆరిలోవ : Tulasi Rao 94928 21662, మధురవాడ : G.Raghu Rama Rao : 94404 56234.**

**BB Ganesh, General Secretary**
**(VARWA) - 9440133400**

**N.Prakash Rao, President**
**(VARWA) - 9440662915**

**Pitta Narayana Murty, General Secretary**
**(NIVAS) - 9491789269**

**B.Gurappa, President**
**(NIVAS) - 9490814174**

**VISAKHAPATNAM APARTMENT RESIDENTS' WELFARE ASSOCIATION (VARWA)**

**GREATER VISAKHA RESIDENT COLONY ASSOCIATIONS' FEDERATION (NIVAS)**

**Address: B 25, Jeevan Soudha Apartments, MMTC Colony Bus Stop, Seethammadhara, Visakhapatnam-530022.**



CS Scanned with CamScanner